रीजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | सोमवार | ६ मार्च, १९९५ / १५ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 1 | New Delhi | Monday | 6th March, 1995 / 15th Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 6 మార్చి, 1995 / 15 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :–

(1) The Trade Union Act, 1926 (Act 16 of 1926); (2) The workmen's compensation Act, 1923 (Act 8 of 1923); (3) The weekly Holidays Act, 1942 (Act 18 of 1942); (4) The Indecent Representation of women (Prohibition) Act, 1986 (Act 60 of 1986); (5) The Medical Termination of Pregnency Act, 1971 (Act 34 of 1971); (6) The Dowry Prohibition Act, 1961 (Act 28 of 1961) and (7) The Muslim Women (Protection of Rights on Divorce) Act, 1986 (Act 25 of 1986) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

### శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

### న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక

ఈ క్రింది చట్టములు: అనగా:--

(1) ది ట్రేడ్ యూనియన్ యాక్టు, 1926 (1926లోని 16వ చట్టము); (2) ది వర్క్‌మెన్ కాంపెన్సేషన్ యాక్టు, 1923 (1923లోని 8వ చట్టము); (3) ది వీక్లీ హాలిడేస్ యాక్టు, 1942 (1942లోని 18వ చట్టము); (4) ది ఇండీసెంట్ రిప్రెజెంటేషన్ ఆఫ్ ఉమెన్ (ప్రొహిబిషన్) యాక్టు, 1986 (1986లోని 60వ చట్టము); (5) ది మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 (1971లోని 34వ చట్టము); (6) ది డౌరీ ప్రొహిబిషన్ యాక్టు, 1961 (1961లోని 28వ చట్టము) మరియు (7) ది ముస్లిం ఉమెన్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ ఆన్ డైవర్స్) యాక్టు, 1986 (1986లోని 25వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# వైద్య చికిత్స ద్వారా గర్భస్రావ చట్టము, 1971

(1971 లోని 34వ చట్టము)

(10 ఆగస్టు, 1971)

**రిజిస్ట్రీకృత వైద్యుల ద్వారా కొన్ని సందర్భములలో గర్భస్రావములను చేయుటకును, తత్సంబంధమైన లేక అనుషంగికమైన విషయములకును నిబంధనలు చేయుటకైన చట్టము.**

భారత గణరాజ్యము యొక్క 22వ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

1. (1) ఈ చట్టమును వైద్య చికిత్స ద్వారా గర్భస్రావ చట్టము, 1971 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయు తేదీన అమలులోనికివచ్చును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "సంరక్షకుడు" అనగా మైనరు లేక ఉన్మత్తుని శరీర రక్షణ బాధ్యత కలిగియున్న వ్యక్తి అని అర్థము;

(బి) "ఉన్మత్తుడు" అను పదము భారత ఉన్మత్తతా చట్టము, 1912 లోని 3వ పరిచ్ఛేదములో ఆ పదమునకు గల అర్థమునే కలిగియుండును; 1912లో 4.

(సి) "మైనరు" అనగా భారత మెజారిటీ చట్టము, 1875 లోని నిబంధనల క్రింద మెజారిటీ (వయస్సు) ప్రాప్తించనట్లు భావించబడు వ్యక్తి అని అర్థము; 1875లో 9.

(డి) "రిజిస్ట్రీకృత వైద్యుడు" అనగా భారత వైద్య పరిషత్తు చట్టము, 1956 లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (హెచ్)లోని నిర్వచనానుసారము గుర్తింపబడిన ఏదేని వైద్యార్హత కలిగియుండి రాజ్య వైద్య రిజిస్టరులో పేరు నమోదు కాబడి స్త్రీరోగ విజ్ఞానము మరియు ప్రసూతి విజ్ఞానమునందు ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచినట్టి అనుభవము లేక ప్రశిక్షణగల వైద్యుడని అర్థము. 1956లో 102.

3. (1) రిజిస్ట్రీకృత వైద్యునిచే ఈ చట్టపు నిబంధనల ననుసరించి ఏదేని గర్భస్రావము కలిగించబడినచో, భారత శిక్షా స్మృతి, (1860లో 45)లో ఏమి యున్నప్పటికిని, అతడు ఆ స్మృతి క్రిందనైనను, తత్సమయమున అమలునందుండు ఏదేని ఇతర శాసనము క్రిందనైనను అపరాధము చేసిన దోషికారాదు. రిజిస్ట్రీకృత వైద్యుడు ఏ సందర్భములలో గర్భస్రావము కలిగించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము 4 యొక్క నిబంధనలకులోబడి, ఒక రిజిస్ట్రీకృత వైద్యుడు ఈ క్రింది సందర్భములలో గర్భస్రావము కలిగించవచ్చును:-

(ఎ) గర్భకాలము పండ్రెండు వారములకన్న ఎక్కువ కానియెడల, ఆ రిజిస్ట్రీకృత వైద్యుడు, లేక

(బి) గర్భకాలము పండ్రెండు వారములకన్న ఎక్కువ, కాని ఇరువది వారములు దాటనియెడల, ఇరువురికన్న తక్కువకాని రిజిస్ట్రీకృత వైద్యులు.

(i) గర్భము కొనసాగుట, గర్భిణీ స్త్రీ ప్రాణమునకు ముప్పు కలుగునని గాని ఆమె శారీరక, లేక మానసిక స్వస్థతకు తీవ్రక్షతిని కలిగించునని గాని, లేక

(ii) బిడ్డ జన్మించినచో ఆ బిడ్డకు మిక్కుటమైన ఇబ్బంది కలుగునట్టి శారీరక, లేక మానసిక అసాధారణ వికృతులతో బాధపడు ముప్పు కలదని గాని సద్భావపూర్వకముగ అభిప్రాయపడినచో, గర్భస్రావము చేయబడవచ్చును.

<u>విశదీకరణ 1</u>:- ఏదేని గర్భము బలాత్సంభోగము వలన కలిగినదని గర్భిణీస్త్రీ చెప్పినయెడల, అట్టి గర్భధారణ వలన కలిగిన మనస్తాపము ఆ గర్భిణీ స్త్రీ యొక్క మానసిక స్వాస్థ్యమునకు తీవ్రక్షతి కలిగించునని పురోభావన చేయవలెను.

<u>విశదీకరణ 2</u>:- ఎవరేని వివాహిత స్త్రీగాని ఆమె భర్తగాని పరిమిత కుటుంబము నిమిత్తమై ఉపయోగించబడిన ఏదేని యుక్తి, లేక పద్ధతి నిష్ప్రయోజనమైనందున గర్భధారణ జరిగినచో, అట్టి అవాంఛిత గర్భము వలన కలిగిన మనస్తాపము ఆ గర్భిణీ స్త్రీ యొక్క మానసిక స్వాస్థ్యమునకు తీవ్రక్షతి కలిగించునని పురోభావన చేయవలెను.

(3) గర్భము కొనసాగుట ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనబడినట్లుగ, స్వాస్థ్యమునకు తీవ్రక్షతి కలిగించునదాయను నిర్ధారణ చేయుటలో, గర్భిణీస్త్రీ యొక్క వాస్తవముగనున్న లేక ఉండునని యుక్తముగా ఊహింపదగు పరిసర పరిస్థితులను దృష్టియందుంచుకొనవలెను.

(4) (ఎ) ఒక స్త్రీకి పదునెనిమిది సంవత్సరముల వయసు నిండక లేక పదునెనిమిది సంవత్సరముల వయసు నిండినను ఆమె ఉన్మత్తురాలైయున్నప్పుడు ఆమె సంరక్షుని వ్రాతపూర్వక సమ్మతితో తప్ప ఆమెకు గర్భస్రావము కలిగించరాదు.

(బి) ఖండము (ఎ)లో అన్యథా నిబంధింపబడినట్లు తప్ప, గర్భిణీస్త్రీ సమ్మతిలేనిదే ఎట్టి గర్భస్రావమును కలిగించరాదు.

గర్భస్రావము చేయదగు స్థలము.

4. ఈ చట్టము ననుసరించి గర్భస్రావము, ఈ క్రింద చెప్పబడిన స్థలములో తప్ప వేరుచోట చేయరాదు, ఆ స్థలము లేవనగా:-

(ఎ) ప్రభుత్వము స్థాపించిన లేక నిర్వహించుచున్న వైద్యశాల; లేక

(బి) ఈ చట్ట ప్రయోజనమునకై ఆయా సమయములందు ప్రభుత్వము ఆమోదించిన స్థలము.

3 మరియు 4 పరిచ్ఛేదములు ఎప్పుడు వర్తించ రాదు.

5. (1) గర్భిణీ స్త్రీ ప్రాణమును రక్షించుటకై గర్భస్రావమును వెంటనే కలిగించుట అవశ్యకమని రిజిస్ట్రీకృత వైద్యుడు సద్భావపూర్వకముగ అభిప్రాయపడినపుడు, ఆ వైద్యుడు చేసిన గర్భస్రావమునకు 4వ పరిచ్ఛేదములోని నిబంధనలును, మరియు గర్భ కాలావధిని గూర్చి, ఇరువురికన్న తక్కువకాని రిజిస్ట్రీకృత వైద్యుల అభిప్రాయమునకు సంబంధించినంతమేరకు 3వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2) లోని నిబంధనలును, వర్తించరాదు.

(2) భారత శిక్షా స్మృతిలో ఏమి యున్నప్పటికిని, రిజిస్ట్రీకృత వైద్యుడు కాని వ్యక్తి గర్భస్రావము కలిగించుట ఆ స్మృతి క్రింద శిక్షింపదగిన అపరాధ మగును, మరియు అంతమేరకు ఆ స్మృతి మార్పు చేయబడినదగును. 1860లో 45.

విశదీకరణ:- రిజిస్ట్రీకృత వైద్యునికి స్త్రీ రోగ విజ్ఞానమునందు మరియు ప్రసవ విజ్ఞానమునందు ఉండవలసిన అనుభవమునకు లేక ప్రశిక్షణకు సంబంధించినంత మేరకు 2వ పరిచ్ఛేదములోని, ఖండము (డి) లోని నిబంధనలు ఈ పరిచ్ఛేదము నిమిత్తము వర్తించరాదు.

6. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటకు కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును. నియమములు చేయు అధికారము.

(2) పైన చెప్పబడిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండ అట్టి నియమములు ప్రత్యేకముగ, ఈ క్రింది అన్ని లేక ఏవేని కొన్ని విషయములకై నిబంధనలు చేయవచ్చును:-

(ఎ) ఎవరేని రిజిస్ట్రీకృత వైద్యుడు ఈ చట్టము క్రింద ఏదేని గర్భస్రావమును చేయుటకు ఉద్దేశించుచో, అతనికి ఉండవలసిన అనుభవము లేక ప్రశిక్షణ లేక ఈ రెండును; మరియు

(బి) ఈ చట్టము క్రింద చేయబడిన నియమములచే నిబంధింపవలసిన లేక నిబంధింపదగు ఏవేని ఇతర విషయములు.

(3) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రతినియమమును, దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో, అది అధివేశనములో నున్నపుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములో గాని క్రమముగా వచ్చు రెండు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు అట్లు అది ఉంచబడిన అధివేశనము లేక వరుసగావచ్చు అధివేశనములు ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏవేని మార్పులను చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమమును చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్టి మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును, లేక సందర్భానుసారముగ, ప్రభావరహితమై యుండును. అయినప్పటికిని ఆ నియమమునందలి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

7. (1) రాజ్య ప్రభుత్వము వినియమముల ద్వారా,-- వినియమములను చేయుటకు అధికారము.

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దేశించబడిన అభిప్రాయము, ఆ వినియమములలో నిర్దిష్టపరచబడు ప్రరూపములోను, ఆ సమయము నందును, అందుకు సంబంధించిన రిజిస్ట్రీకృత వైద్యునిచే లేక వైద్యులచే ధృవీకరించబడవలెనని, మరియు ఆ ధృవపత్రములను పరిరక్షించవలెనని లేక వ్యయనము చేయవలెనని కోరవచ్చును:

(బి) గర్భస్రావమును చేయు రిజిస్ట్రీకృత వైద్యుడిని, అట్లు గర్భస్రావము చేయుటను, దానికి సంబంధించి వినియమములలో నిర్దిష్టపరచిన ఇతర సమాచారమును, తెలుపవలెనని, కోరవచ్చును.

(సి) అట్టి వినియమములను పురస్కరించుకొని ఒసగబడిన సమాచారమును అట్టి వినియమములలో నిర్దిష్టపరచు వ్యక్తులకు, మరియు అందు నిమిత్తము తప్ప, వెల్లడి చేయుటను నిషేధించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)ని పురస్కరించుకొని ఒసగబడిన సమాచారమును రాజ్య ముఖ్య వైద్యాధికారికి తెలియజేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ఏదేని వినియమము యొక్క ఆపేక్షితములను బుద్ధిపూర్వకముగా ఉల్లంఘించు లేక బుద్ధిపూర్వకముగా పాటించకుండు ఎవరేని వ్యక్తి ఒక వేయి రూపాయల దాకా ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగియుండును.

సద్భావ పూర్వకముగా తీసికొనబడిన చర్యకు రక్షణ.

8. ఈ చట్టము క్రింద సద్భావపూర్వకముగా చేయబడిన లేక చేయుటకు ఉద్దేశింపబడిన దేనిని గూర్చియైనను కలుగు లేక కలుగుటకు అవకాశముగల ఎట్టి నష్టమునకైనను ఏ రిజిస్ట్రీకృత వైద్యునిపైనను ఎట్టి దావా గాని ఇతర శాసనిక చర్యగాని తేబడరాదు.